
# మనవరాలితో మంత్రి పొంగులేటి





**తుమ్మలపల్లి ప్రసాద్ / నవభూమి ప్రతినిధి:** హాలో మైరా, ఏం చేస్తున్నావ్ రా, నానిని పిలువు, అదిగో పిచ్చుక, రమ్మను రమ్మను అంటూ తన మనమరాలితో సరదాగా కాలక్షేపం చేశారు రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. నిత్యం బిజీ బిజీగా గడిపే ఆయన శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ పర్యటన ముగించుకొని సత్తుపల్లి నుంచి వైరా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో తన స్వగ్రామమైన కల్లూరు మండలం నారాయణపురంలో కాసేపు ఆగారు. అక్కడే ఉన్న తన మనవరాలు మైరాను ఎత్తుకుని ముచ్చట్లు చెప్పారు. ఏం అయింది అమ్మ, అబ్బు అయిందా, ఊచ్ పోదామా అంటూ పాపతో ఆడుకున్నారు. అనంతరం స్థానిక నాయకులతో కాసేపు ముచ్చటించారు

## ప్రపంచ కప్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన

# త్రిషకు అభినందనలు


**కొత్తగూడెం ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** మలేషియాలో ఆదివారం జరిగిన అండర్ 19 మహిళల ప్రపంచ కప్ ఫైనల్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వాసి గొండిగ త్రిషకు జిల్లా ప్రజలందరి తరఫున జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందనలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పేరును ప్రపంచ వేదికలో నిలబెట్టి, ఆదివారం చివరి మ్యాచ్లో అద్భుతంగా రాణించి బౌలింగ్, బ్యాటింగ్ లో ఉత్తమ ప్రదర్శన ద్వారా ఇండియా టీం అండర్ 19 ప్రపంచ కప్ సాధించడానికి ముఖ్య కారణమై,ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నిలిచినందుకు గుండిగ త్రిషకు జిల్లా ప్రజలందరి తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా ప్రజలందరి తరపున త్వరలోనే ఆమెను ఘనంగా సత్కరించినున్నట్లు కలెక్టర్ తెలిపారు




## ప్రజాపంథా రాష్ట్ర నేత

# యాదగిరికి జోహార్లు

**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 2 :** సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) సీనియర్ నాయకుడు, 40 సంవత్సరాల పాటు రాష్ట్ర కమిటీ సభ్యులుగా, నిజామాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ కర్నాటి యాదగిరి శనివారం సాయంకాలం అనారోగ్యంతో మరణించారని పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గంటా శ్రీనివాసరావు, అమర్లపూడి శరత్ మండల కార్యదర్శి తాటి రాజు ఆదివారం తెలిపారు.అత్యంత త్యాగపూరిత జీవిత%శీ% ఆయనదన్నారు. 1969 లొ సాంఘిక సంక్షేమ శాఖ లోఎల్ డీసీ గా ఉద్యోగం చేస్తూ , కామ్రేడ్ డీవీ కృష్ణ , దాసుల స్పూర్తితో ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీ బాధ్యతలను స్వీకరంచారన్నారు. ఆనాటి నుంచి వెనుతిరిగి చూడలేదన్నారు. అనేక నిర్బంధాలను ఎదుర్కొని ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితాన్ని గడిపారన్నారు . యాదగిరి ఎనిమిది పదుల వయసులో సైతం విప్లవ స్పూర్తితో కార్యక్రమాలలో పాల్గొన్నారన్నారు. 2022 వరకు ఆరోగ్యం సహకరించిన మేరకు పార్టీ కార్యక్రమాలలో యాదగిరి క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. పాత నల్లగొండ జిల్లా సంస్థాన్ నారాయణ పూర్ సొంత గ్రామం అన్నారు. ఉద్యోగం రీత్యా, ఆ తరువాత ఉద్యమం రీత్యా నిజామాబాద్ లో స్థిరపడ్డారన్నారు. ఆయన సహచరి కామ్రేడ్ అనసూయక్క ఇటీవల 18 రోజుల క్రితం మరణించారన్నారు. వీరి ఇద్దరు అమ్మాయిలు పి డి ఎస్ యు లో, పి ఓ డబ్ల్యూ లో మిలిటెంట్ గా పని చేస్తున్నారన్నారు. కుమారుడు భాస్కరస్వామి సీల్సీ లో పనిచేస్తున్నాడన్నారు . వారి ఇద్దరు అల్లుళ్ళు ఉద్యమంలో భాగస్వాములున్నారు. ఆయన జీవితమంతా పార్టీకే దారపోసారు. కర్నాటి యాదగిరి కి సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) కమిటీ విప్లవజోహార్లు అర్పిస్తున్నదన్నారు. యాదగిరన్న కుటుంబ సభ్యులకు, సహచర కామ్రేడ్ లకు సంతాపాన్ని, సానుభూతిని తెలియచేస్తున్నదన్నారు. ఆయన కళ్ళను లయన్స్ క్లబ్ వారికి అందించడం జరిగిందన్నారు. శరీరాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం, నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి సోమవారం అప్పగిస్తారన్నారు. త్యాగాల తరపు యాదగిరి కి నివాళి అర్పించడం అంటే, ఆయన నమ్మిన విప్లవ, ప్రజాపందా రాజకీయాలను ఎత్తిపట్టడమేనన్నారు




# నవభూమి

## జిల్లా అనుబంధం

03 ఫిబ్రవరి,2025 సోమవారం పేజిలు:7

www.epaper.navabhoomi.in




# ఇళ్ల స్థలాలపై సానుకూలం

- జుజూబీ మాటలు నేను చెప్పను
- ఖమ్మం రోల్ మోడల్‌గా ఉండేలా చూస్తా
- ఎన్నికల కోడ్ ముగిశాక ప్రక్రియ ముందుకు
- కొందరు జర్నలిస్టులతో కమిటీ ఏర్పాటు

**మంత్రి పొంగులేటి**





**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 2:** జర్నలిస్టుల చిరకాల వాంఛ అయిన ఇళ్ల స్థలాలపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారు. కోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయపరంగా చిక్కులు లేకుండా నిపుణుల సలహాతో ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీ రోల్ మోడల్‌గా ఉండేలా చేస్తామన్నారు. ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం తనను కలిసిన జర్నలిస్టులతో మంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. జుజూబి మాటలు చెప్పనని, ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని, కోడ్ పూర్తయ్యాక జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించి తప్పకుండా నిర్ణయం తీసుకుందామన్నారు. జర్నలిస్టుల్లో చాలామంది పేదలు ఉన్నారు. వాళ్ల సాధక బాధకాలు నాకు తెలుసు కాబట్టి, ముందుగానే డబ్బులు కట్టించి, కాలయాపన చేస్తూ మభ్యపెట్టే తీరు నాది కాదని స్పష్టం చేశారు. ఆకలితో అలమటించి, రూపాయి రూపాయి పోగేసుకునే ఏ ఒక్క జర్నలిస్టు డబ్బులు వృధా కావద్దని, ఆ దిశగానే నా ప్రయత్నం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఎలా వీలైతే అలా నిపుణుల సూచన మేరకు ముందుకెళ్దామన్నారు. ఏదో ఒక రకంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని స్పష్టం చేశారు. కొందరు కావాలనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, అటువంటివాటిని పట్టించుకోను, కాని జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్న చిత్తశుద్ధితో వున్నానని స్పష్టం చేసారు. కొంతమంది జర్నలిస్టు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేద్దాం అన్నారు. మంత్రిని కలిసిన వారిలో సీనియర్ జర్నలిస్టులు వీసిక్స్ బ్యూరో సయ్యద్ ఖదీర్, సీవీఆర్ బ్యూరో ఆవుల శ్రీనివాసరావు, నవతెలంగాణ బ్యూరో కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, దిశ బ్యూరో సాగర్ దువ్వ, టీవీ నైన్ బ్యూరో నారాయణ, టీవీ ఫైవ్ బ్యూరో నాగేశ్వర్ రావు, మహా టీవీ బ్యూరో రామకృష్ణ, జనం సాక్షి బ్యూరో కూరాకుల గోపి, ఇండియా టుడే బ్యూరో సంజీవరావు, మహా టీవీ బ్యూరో రామకృష్ణ, సిక్స్ టీవీ బ్యూరో అయ్యప్ప, పీటీఐ నాగేశ్వర్ రావు, మహా టివి రామకృష్ణ, జనంసాక్షి స్టాఫర్ షేక్ సుభాన్, రాష్ట్రీయ సహారా మొహమ్మద్ ఇంతియాజ్, మున్సిఫ్ బ్యూరో రియాసతుల్లాహ్, అర్షిన్ , వీ ఫైవ్ కేవీ, నవతెలంగాణ రిపోర్టర్ గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దిశ రిపోర్టర్ మూర్తి, జీ న్యూస్ రవి, జనంసాక్షి కనకరాజు, సేన నరేష్, ఉప్పలయ్య, కెమెరామెన్లు యాకూబ్ పాష, షేక్ ఫయాజ్, అర్షద్, యూసుఫ్, జాకీర్, రంగా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌పై గార్లలో సిపిఎం రాస్తారోకో




**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 2:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చెయడాన్ని నిరసిస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గార్లలో రాస్తారోకో నిర్వహించారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో బైఠాయించి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంటు లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ శక్తుల కు ప్రయోజనం చేకూర్చే బడ్జెట్ అని ఆరోపించారు. బడ్జెట్ ఏ మాత్రం పేదలకు, కార్మికులకు, మధ్యతరగతి కి చెందిన వారికి ఉపయోగకరంగా లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బిజెపి ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి రావాల్సిన వాటా కేటాయింపు చేయించడంలో విఫలం అయ్యారని మండి పడ్డారు. బయ్యారం ఉక్కు కర్మాగారం,సాగునీటి ప్రాజెక్టు ల జాతీయ హొదా,ఐటి ఆర్ పునరుద్ధరణ తదితర అంశాలపై బిజెపి ఈ బడ్జెట్ లో జీరో కేటాయింపులు చేసి హీరో గా నిలిచిందని చురకలు అంటించారు. గత పదేళ్లుగా ప్రధాని నరేంద్రమోడీ పాలనలో అన్ని రకాలుగా నష్టపోయిన రాష్ట్ర ప్రజలు, కార్మికులను బిజెపి పార్టీ మూడవ సారి ముచ్చటగా మోసం చేసిందని మండి పడ్డారు.అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో నాయకులు అంబటి వీరాస్వామి,ఎస్.కె.మౌలానా,జి.వీరభద్రం,వి.వీరభద్రం,టి.నాగేశ్వరరావు,ప్రవీణ్ ,రాంబాబు, కోటయ్య,భాషా,సాయి,రాజేష్, వెంకన్న, ఎల్లయ్య, రాము,నవీన్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



**పాల్వంచ ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు కొత్వాల స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం పూర్తిగా నిర్ల క్ష్యం చేసిందన్నారు. సామాన్య ప్రజలకు నేరుగా లబ్ది చేకూరే ఎలాంటి పథకం లేదన్నారు. తెలంగాణాలో చేపట్టే పలు అభివృద్ధి పథకాలకు సాయం అందించాలనే రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్ధనను కేంద్రం పెడచెవిన పెట్టిందన్నారు. ఏదేమైనా బడ్జెట్ లో చిల్లిగవ్వ ఇవ్వకుండా కేంద్రం తెలంగాణా ప్రజలను మోసం చేసిందన్నారు. రాష్ట్రం పట్ల, సామాన్యుల పట్ల కేంద్ర చూపిన వివక్షతో ప్రజలు ఆగ్రహంతో వున్నారని, కేంద్రానికి, బీజేపీ కి తగిన బుద్ధి చెప్తారని కొత్వాల అన్నారు.

# నేడు ప్రజావాణి




**కొత్తగూడెం ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు.ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30కు ప్రజావాణి ప్రారంభ మవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు

## సుజాతనగర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన

# రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

- ఇటీవల మరణించిన కాసాని కుటుంబ సభ్యులను పరామర్శించిన కొత్వాల







**పాల్వంచ ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** సుజాతనగర్ మండలంలో ఆదివారం రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇటీవల మరణించిన సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ తోపాటు కుమార్తె జ్యోతి, కోడలు పావని, సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, మాజీ సర్పంచ్ భాస్కర్ రావు లు పాల్గొన్నారు. కోమటిపల్లి మాజీ సర్పంచ్ భూక్యా శోభన్ తండ్రి భూక్యా చందర్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా కొత్వాల తోపాటు చింతలపూడి ఆయనను పరామర్శించారు. లక్ష్మీదేవిపల్లి లో కాంగ్రెస్ నాయకులు బానోత్ జేత్ రాం ఇటీవల మరణించగా, ఆదివారం ఆయన దశదినకర్మల సందర్భంగా కొత్వాల పాల్గొని సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ కోటేష్, వార్డు సభ్యులు వాకుడోత్ తులసీరామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల తోపాటు సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు

# ప్రశ్నించే గొంతుక ఎంపిక

- ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక
- అధ్యక్షుడిగా రవీందర్ యాదవ్











**ఇల్లెందు టౌన్ ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం ప్రెస్ క్లబ్ లో జరిగింది. అధ్యక్షుడిగా రవీందర్ యాదవ్ (సాక్షి శ్రీ దినపత్రిక స్టేట్ డైరెక్టర్), ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస చారి (భారత్ టుడే), ఉపాధ్యక్షులుగా కదారి నటరాజ్ ( నీలగిరి వార్త), ఎస్ శశికుమార్( ప్రజా ప్రతిభ), కార్యదర్శిగా జహీరాభి( ప్రజా దర్బార్), సహాయ కార్యదర్శులుగా రాజశేఖర్ (సాక్షి శ్రీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్), పూనెం మనోజ్ ( జనం సాక్షి), ప్రచార కార్యదర్శిగా షేక్ సలీం ( దిశ), కోశాధికారిగా కాపు సురేష్ బాబు (నేడు), ప్రెస్ క్లబ్ ఇన్చార్జిగా పబ్బు శివ( ఆవాజ్)లను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుమన్ రెడ్డి వ్యవహరించారు. సుమన్ రెడ్డి వెంట సీనియర్ జర్నలిస్ట్ ఇంద్రారెడ్డి తోపాటు జర్నలిస్ట్ కపిల్ ఉన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

**ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్ గా దంతాల ఆనంద్ నియామకం:**

ఇల్లెందు ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్‌గా సీనియర్ నోటరీ న్యాయవాది దంతాల ఆనంద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా దంతాల ఆనంద్ మాట్లాడుతూ విలేకరులకు సంబంధించిన న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. న్యాయ చట్టాలపై ప్రతి జర్నలిస్టుకు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్లబ్ లీగల్ అడ్వైజర్ గా తనను నియమించినందుకు ప్రెస్ క్లబ్ కార్యవర్గ కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీకి సీనియర్ జర్నలిస్ట్ పసుమర్తి లక్ష్మణరావు అభినందనలు తెలియజేశారు.

# మద్యం మత్తులో హెచ్‌డి క్యాంపు మేనేజర్ నానా హంగామా

**రామగిరి-నవభూమి:** ఆర్జీ-3 పరిధిలోని ఎన్.బీ.ఎక్స్ పొట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బందిపై ఆర్జీ-3 పరిధిలోని ఓసి- 1 విస్తరణ ప్రాజెక్టు లో ఓబి వెలికితీత పనులు నిర్వహిస్తున్న హెచ్ డి క్యాంప్ మేనేజర్, మద్యం మత్తులో నానా హంగామా చేసిన ఘటన ఆదివారం ఉదయం షిఫ్ట్ లో చోటుచేసుకుంది.. ఉదయం షిఫ్టులో ఎన్.బీ.ఎక్స్ గేట్ వద్ద విధులు నిర్వహిస్తున్న ఎస్ అండ్ పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్, ఎంహెచ్ 34 బీఆర్ 6870 నెంబర్ గల బోలోరో వాహనాన్ని వెహికల్ పాస్ లేని కారణంగా లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని తెలుపగా, మద్యం మత్తులో ఉన్న హెచ్ డి క్యాంప్ మేనేజర్, డ్యూటీలో ఉన్న తనను దుర్భాషలాడుతూ, రూమ్ లోని ఇతర ఫైల్స్ కిందపడి వేసి, చైర్ నీ తన్ని విరగొట్టి నానా బీభత్సం సృష్టించాడని, నీవు ఉద్యోగం ఎలా చేస్తావో, పిఓ కి చెప్పి ఉద్యోగం తీపిస్తానని బెదిరింపులకు గురి చేసాడని సదరు సెక్యూరిటీ గార్డ్ ఆందోళన వ్యక్తం చేశాడు. నియమా నిబంధనలు పాటిస్తూ, సింగరేణి సంస్థకు చెందిన ఆస్తులు కాపాడెందుకు విదులు నిర్వహిస్తున్న తనను అకారణంగా, ఒక ప్రైవేటు సంస్థకు చెందిన మేనేజర్ బెదిరింపులు..

# మాజీ ప్రజా ప్రతినిధులు ఇంట్లో, మున్సిపల్ వర్కర్స్ పనిచేయకుండా చూడండి: జలాల్



**కొత్తగూడెం ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మున్సిపాలిటీలో గత నెల మున్సిపల్ పాలకవర్గం గడువు ముగిసినప్పటికీ అనేక వార్డులలో మున్సిపల్ కార్మికులు ఆయా మాజీ ప్రజాప్రతినిధుల ఇండ్లలో పని చేస్తుండడం బాధాకరమని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ అన్నారు. మున్సిపల్ వర్కర్స్ ను వార్డులలో ప్రజా అవసరాల కోసం ఉపయోగించుకోవాలని ఇన్చార్జి వార్డు ఆఫీసర్స్ ప్రజల సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ఇన్చార్జి వార్డ్ ఆఫీసర్స్,సంబంధిత మున్సిపల్ అధికారులు మాజీ ప్రజా ప్రతినిధుల మీద ప్రతి అవసరానికి సలహాలు సూచనలకు ఆధారపడకుండా అధికారులంతా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజలతో ప్రభుత్వ అధికారులు నేరుగా సంబంధాలు కొనసాగించాలని అప్పుడే సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించబడతాయని అధికారుల దృష్టికి వస్తాయని ఆయన తెలిపారు. మున్సిపల్ వర్కర్లను ప్రజా అవసరాలకు కాకుండా మాజీల ఇండ్లలో అవసరాలు తీర్చేందుకు ఎక్కడ కనిపించిన అలా తమ దృష్టికి వచ్చిన ఊరుకునేది లేదని దీని పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


# దశదిన కర్మలో పాల్గొన్న మంత్రి తుమ్మల



**దమ్మపేట ఫిబ్రవరి 2 నవభూమి:** రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలోని కుకాలకుంట సుధారాణి ఇటీవల మృతిచెందగా ఆదివారం ఆమె దిశదిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 2 నవభూమి:** మండల పరిధిలోని రాజరాజేశ్వరి విద్యాలయంలోని రాజాపురం గ్రామంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2000-01 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున ప్రధానోపాధ్యాయులు పుల్లారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మా గురువు వల్ల ఈరోజు ఉన్నత స్థాయిలో ఉన్నామని, ఆ రోజులలో దండించడం క్రమశిక్షణ, ప్రేమతో మాట్లాడటం, మంచిగా చదువుకోవడం వల్ల మా కుటుంబాలు బాగున్నాయి, మేము ఈ స్థాయిలో ఉన్నామని పూర్వ విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కృష్ణారెడ్డి, ఆకుల శివ, శ్రీను,కృష్ణారావు, గంగాధర్ రెడ్డి, గంధం నరేష్, గంగుల రవి, రాంబాబు, చంటి, రమేష్, సీతారామయ్య, రవి,కిషోర్, విజయ, రామకృష్ణ, రాజయ్య,సత్యం, పద్మారావు పాల్గొన్నారు



# సింగరేణి ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ కప్






**మణుగూరు ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** ఈ టోర్నమెంట్లో ప్రెస్ క్లబ్ టీం, పోలీస్ టీం, సింగరేణి ఆఫీసర్స్ టీం అక్రియు రెవెన్యూ అధికారుల టీమ్ పాల్గొనడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో భాగంగా మొదటగా సింగరేణి ఆఫీసర్స్ టీం ప్రెస్ క్లబ్ టీమ్ తో జరిగిన మొదటి మ్యాచ్లో ఐదు వికెట్ల తేడాతో విజయం సొంతం చేసుకుంది. ప్రెస్ క్లబ్ టీం మొదటిగా బ్యాటింగ్ చేస్తూ 51 పరుగులకు ఆల్ అవుట్ అయ్యారు. మణుగూరు ఆఫీసర్స్ టీం లోని మనోహర్, అండర్ మేనేజర్ అత్యంత ప్రతిభ కనబరుస్తూ 3 ఓవర్లు బౌలింగ్ చేసి ఐదు వికెట్లు సాధించాడు. తరువాత బ్యాటింగ్ ప్రారంభించిన ఆఫీసర్స్ టీం 7 ఓవర్లలోనే ఆరు వికెట్లు కోల్పోయి విజయం సాధించారు. ఈ టీంలో మనోజ్ కుమార్, అండర్ మేనేజర్ అత్యధికంగా రెండు ఫోర్ల సాయంతో 20 పరుగులు చేసి మణుగూరు ఆఫీసర్స్ టిం విజయంలో కీలకపాత్ర వహించిన బౌలర్

మనోహర్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రకటించడం జరిగింది. ఈ విజయంతో మణుగూరు ఆఫీసర్ టీం ఫైనల్ కు అర్హత సాధించింది. రెండవ మ్యాచ్ రెవెన్యూ టీం మరియు పోలీస్ టీం మధ్య జరిగిన మ్యాచ్లో, పోలీస్ టీం 8 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్లో అడుగు పెట్టింది

ముందుగా బ్యాటింగ్ చేసిన పోలీస్ టీమ్ లోని గోవిందు ఒక సిక్సర్ మూడు ఫోర్ లతో 22 పరుగులు సాధించాడు మరియు సత్యనారాయణ ఒక సిక్సర్ ఒక ఫోర్ సాయంతో 19 పరుగులు సాధించాడు. పోలీస్ టీం నిర్ణయిత 12 ఓవర్లో ఏడు వికెట్లు కోల్పోయి 92 పరుగులు సాధించారు. రెవెన్యూ టీం లోని మస్తాన్ 58 పరుగులు ఇచ్చి విలువైన మూడు వికెట్లు పడగొట్టాడు. 83 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రెవెన్యూ టీం లోని శ్రీకాంత్ అత్యధికంగా 4 పోర్ల సహాయంతో 34 పరుగులు చేశాడు. చివరివరకు నువ్వా నేనా అంటూ సాగిన మ్యాచ్లో చివరకు పోలీస్ టీం 8 పారుగులతో విజయం సాధించింది. ఈ టీంలోనీ



గోపాల్ 14 పరుగులు ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టడం అయింది. పోలీస్ టీం విజయం లోని బ్యాటర్ ఈ గోవింద్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ఎంపికయ్యారు. ఫైనల్ మ్యాచ్ మణుగూరు ఆఫీసర్స్ టీం మరియు పోలీస్ టీం మధ్యన జరిగిన మ్యాచ్లో పోలీస్ గేమ్ పరుగుల తేడాతో విజయం సాధించిందిముందుగా బ్యాటింగ్ చేసిన పోలీసు టీం నిర్ణయిత 12 ఓవర్లో 5 వికెట్లకు 103 పరుగులు చేశారు పోలీస్ టీం లోని గోవిందు 2 సిక్సర్లు ఐదు ఫోర్లతో 52 పరుగులు 103 పరుగుల చేదనలో మణుగూరు ఆఫీసర్స్ టీం 7 వికెట్ల నష్టానికి 86 పరుగులకు మాత్రమే చేసి పరాజయం పాలైంది ఈ టీంలో బిందు సాగర్ సీనియర్ అండర్ మేనేజర్ 5 ఫోర్ల సహాయంతో 39 పరుగులు చేసి జయంగా నిలవడం జరిగింది. ఈ ఫైనల్ మ్యాచ్లో గోవింద్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఎంపిక చేయబడ్డారు. గోవింద్ ఉత్తమ బ్యాట్స్మెన్ గా, మనోహర్ ఉత్తమ బౌలర్ గా, సర్వర్ నబి ఉత్తమ వికెట్ కీపర్ గా లక్ష్మి లక్ష్మీపతి గౌడ్ జనరల్ మేనేజర్ మరియు రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి, చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ డిజిఎం పర్సనల్, సింగ్ శ్రీనివాస్, సీనియర్ పిఓ, పర్సనల్ డిపార్ట్మెంట్, మరియు వెంకట్ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ అధికారులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# కార్యకర్త ఎప్పుడూ బానిసలుగానే ఉండాలా!

## ■ జెండాలు మోసిది మేము! బాగుపడేది మీరా!!

**బూర్గంపాడు ఫిబ్రవరి 2 నవభూమి:** ప్రభుత్వాలు మారినా పాలన మాత్రం మారలేదు. నేటి సమాజంలో కార్యకర్తల బాధలు కష్టాలు వివరించలేని పరిస్థితులు. ఎలక్షన్ వస్తే గుడ్డలు చించుకొని కుటుంబాన్ని సైతం వదిలి రాత్రిం బవళ్లు నాయకుల కోసం కార్యకర్తలు ఎంతో కష్టపడి నాయకులను ఒక ఉన్నతమైన స్థాయిలోకి తీసుకురావడం కోసం తిండి తిప్పలు పక్కనపెట్టి వారికోసం కార్యకర్తలు ఎంతో శ్రమిస్తేనే కానీ నాయకుడు పదవులోనికి రాడు. ఇటువంటి కార్యకర్తను ఈరోజు ఏ నాయకుడు పట్టించుకుంటున్నారు. కార్యకర్తలు లేకుండా నాయకులు ఎక్కడి నుంచి పుట్టుకొచ్చారు. వారు ఎలా గెలిచారు. నాయకుడు ప్రయోజనం కోసం కార్యకర్తను భయంకరంగా, బానిసలుగా వాడుకుంటున్నారు. నాయకుడు కోసం గొడవలు పెట్టుకోవడం, అవసరమైతే వారి కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధపడే వాడే కార్యకర్త. జెండాలు మోహించుకోవడం బానిసగా చూసుకోవడం కొందరి నాయకుల లక్షణం. పార్టీలు మీటింగ్ అంటే ఫ్లెక్సీలు కట్టి మీటింగ్ కోసం జనాలు సమీకరణ చేయడం, మీటింగ్ సజావుగా జరిగేవరకు విజయవంతం అయ్యే వరకు కార్యకర్తలు చూసుకుంటారు. కార్యకర్త నాయకుడుని నమ్మితే కుటుంబ సభ్యులను బంధువులను స్నేహితులను నా అను వారిని సైతం వదిలిపెట్టి తన అభిమానాన్ని చాటుకుంటారు. అటువంటివారిని నాయకుడు అనే వాడు వారి బలహీనతలను గ్రహించి కార్యకర్తలను పావులాగా వాడుకుంటున్నారు. ఓట్ల,



పదవుల కోసం కోటి అబద్ధాలు ఆడి కార్యకర్తకు మాయమాటలు చెప్పి మీకు మీ కుటుంబానికి అండగా ఉంటాను అని చెప్పి అధికారం వచ్చాక పట్టించుకునే నాయకుడు కరువైపోయారు. కార్యకర్తలు అంటే మందుకు, బిర్యానీ కేనా పరిమితం మీరేమో లగ్జరీ కారులో తిరుగుతూ కోట్లు సంపాదించుకుంటూ గడుపుతారు. మరల ఎలక్షన్ వచ్చాక కార్యకర్త గుర్తుకొస్తారు. కనీసం సహాయం చేయని వాడు నాయకుడా కార్యకర్తలారా ఒకసారి ఆలోచించండి. మీరు నమ్ముకునే నాయకులు నిజంగా మీకు సహకరిస్తున్నారా? వారి అవసరం నిమిత్తం మిమల్ని వాడుకుంటున్నారా? మిమ్మల్ని అడ్డుపెట్టుకొని ఓట్లు సంపాదించి గెలిచి అధికారంలో వచ్చాక మిమ్మల్ని పక్కన పెడుతున్నారా? గ్రహించండి, ఒక్కసారి ఆలోచించండి. పదవులు నాయకులకు పని చేసే చాకిరి కార్యకర్తకా ఏ నాయకుడైన ఎప్పుడైనా జెండాను మోసాడా, అదే జెండాను అడ్డుపెట్టుకొని మాత్రము అధికారం చేస్తాడు. జండా మోసిన వాడు ఎప్పటికీ బానిస గానే ఉంటున్నాడు. ఇటువంటి నాయకుల కోసమా కార్యకర్తలు అందరిని వదులుకునేది. కష్టం ఒకడిది, సుఖం మరొకడది. పనిముట్ల లాగా అవసరానికి వాడుకొని పక్కన పెట్టడానికా కార్యకర్త? ఓ కార్యకర్త ఆవేదన.

# ఘనంగా ఉస్కమల్ల పున్నంచందు పుట్టినరోజు వేడుకలు

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 01 (నవభూమి):** భీమారం మండల కేంద్రం లో అవడం క్రాస్ రోడ్ దగ్గర కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు అందరూ కలిసి ఘనంగా ఉష్కమల్ల పున్నంచందు జన్మదిన వేడుకలు ఈరోజు ఘనంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన ఫోటోఫ్రేమ్ ని అందించి ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోడేటి రవి, మాజీ జెడ్పిటిసి జర్పుల రాజ్ కుమార్ నాయక్, తాజా మాజీ సర్పంచ్ దుర్గం మల్లేష్, గోదరి తిరుపతి, వనపర్తి రమేష్, గుండు తిరుపతి, ఉష్కమల్ల శ్రీనివాస్, పూసాల రమేష్, కొత్త ఫోటు సత్తిరెడ్డి,పాకురుద్దీన్, ప్రశాంత్ యాదవ్, దాసరి ప్రకాష్, ప్రవీణ్, రాజేష్, చెనేల్లి రగు, జరుపుల రమేష్, రాకేష్, అంజి నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణపై మహా వివక్ష

- రాజకీయ వాంఛతో అంకెల గారడీ
- సిపిఐ నేత బాగం
- సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం





**ఖమ్మం నగరం, నవభూమి, ఫిబ్రవరి 2:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణపై మహా వివక్ష ప్రదర్శించారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. రాజకీయ వాంచతోనే బిజెపి దాని మిత్రపక్షాలు ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకు పెద్దపీట వేశారని భారతదేశ చరిత్రలో ఇంతటి రాజకీయ వివక్ష -ప్రదర్శించిన బడ్జెట్ మరొకటి లేదని ఆయన అభివర్ణించారు. కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బైపాస్ రోడ్డులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సిపిఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్లి బైపాస్ రోడ్డులో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణకు కనీసం ఒక ప్రాజెక్టు కూడా కేటాయించకపోగా కనీస ప్రతిపాదన చేయలేదని ఆయన తెలిపారు. కేవలం సంపన్న వర్గాలకు మాత్రమే మేలు చేసే ఈ బడ్జెట్ను సిపిఐ పూర్తిగా -వ్యతిరేకిస్తుందని హేమంతరావు తెలిపారు. భారతదేశ రైతాంగం కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో చారిత్రాత్మక -పోరాటం వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరను కల్పించాలని చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం రైతాంగ డిమాండ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోతుంటే దానిని పట్టించుకోక పోగా కార్పొరేట్ శక్తులకు మేలు చేసేవిధంగా బడ్జెట్లో అంకెలను పొందుపర్చారని ఆయన తెలిపారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ భవిష్యత్తులో దేశాన్ని రుణ భారత్గా మార్చే ప్రమాదం ఉందని సుమారు 13.65 -లక్షల కోట్ల రూపాయల లోటును ఎలా భర్తీ చేస్తారని ఆయన ప్రశ్నించారు. విద్యా, వైద్య రంగాలను విస్మరించారని ధరల నియంత్రణపై ఊసెత్తలేదని బడ్జెట్లో అంకెలు చూస్తుంటే మోడీ సర్కార్ కార్పొరేట్లు, సంపన్నుల చేతుల్లో బంధీగా మారిందని అవగతమవుతుందని ఈ బడ్జెట్ను వ్యతిరేకించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, ఇటికాల -రామకృష్ణ, ఎస్కె సైదా తదితరులు పాల్గొన్నారు.

## త్రిష ప్రతిభతో భారత్‌కు వరల్డ్ కప్

### తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోక్ నెహ్రూ కప్ వ్యవస్థాపకులు



**భద్రాచలం జనవరి 2 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం అమ్మాయి గొంగడి త్రిష అద్వితీయమైన ప్రతిభతో ఐసీసీ అండర్ -19 వరల్డ్ కప్ భారత్ వశం అయిందని నెహ్రూకప్ జాతీయస్థాయి క్రికెట్ టోర్నమెంట్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గ అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తన ఆల్ రౌండ్ ప్రతిభతో వరల్డ్ కప్ లో తనదైన శైలిలో బ్యాటింగ్, బౌలింగ్ రంగాల్లో రాణించి ఒంటి చేత్తో త్రిష ఇండియాను గెలిపించిందని వ్యాఖ్యానించారు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్, మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డుని ఈ టోర్నమెంట్ లో త్రిష సాధించిందని, మొత్తంగా 300 పైగా పరుగులు, 7 వికెట్లు తీయటం గొప్పదైన విషయం అన్నారు. ప్రపంచ పటంలోనే భద్రాచలం ఖ్యాతి ఇనుమడింప చేసే విధంగా త్రిష క్రికెట్లో రాణించటం సంతోషంగా ఉందన్నారు. గత 30 ఏళ్లుగా భద్రాచలం ఏజెన్సీలో నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ టోర్నమెంట్ త్రిష లాంటి యువతి, యువకులకు ప్రేరణగా నిలవటం, తద్వారా వారు క్రికెట్లో రాణించటం ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. త్రిష లాంటి క్రికెటర్ ను ఆదర్శంగా తీసుకొని యువతి, యువకులు క్రికెట్లో రాణించి ముందుకు సాగాలని తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోక్ ఆకాంక్షించారు. క్రికెట్లో విశేషంగా రాణిస్తున్న భద్రాచలం అమ్మాయి గొంగటి త్రిషకు తండ్రి జిమ్ రాంరెడ్డి, వారి సతీమణి చేసిన సేవలు ప్రశంసనీయమని ఈ సందర్భంగా వారిని అభినందించారు. గొంగడి త్రిష రానున్న రోజుల్లో భారత జట్టు కెప్టెన్ గా ఎదగాలని అందుకు కావలసిన శక్తి యుక్తులు భద్రాద్రి రాముడు ప్రసాదించాలని ఈ సందర్భంగా వారు కోరారు

## కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచేయి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్

### విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టిన బడ్జెట్ ప్రైవేటీకరణ, కార్పోరేటికరణకు బాటలు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం




**పాల్వంచ ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** విద్యారంగానికి కేంద్ర ప్రభుత్వం మొండిచేయి చూపిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ గతం కంటే విద్యారంగానికి బడ్జెట్లో నామమాత్రంగా 0.2 శాతం పెరిగిందని, అంటే 1.2467.39 కోట్ల నుండి 1.25000 కోట్లకు నిధులు పెరిగాయన్నారు. పెరిగినటువంటి ఈ నిధులు ప్రస్తుతం ఏమాత్రం ప్రభుత్వ విద్యా రంగం అభివృద్ధికి సరిపడవని, ఉన్నత విద్య కోసం 2025-2026 బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా రూ. 47619.77 కోట్ల నుండి రూ 50077.95 కోట్లకు కేవలం ఐదు శాతం పెరుగుదల మాత్రమే అన్నారు. ఇది 5.22శాతం ద్రవయోల్బణం రేటుకు లెక్కించినప్పుడు ఇటువంటి మార్పును చూపించదన్నారు. వాస్తవానికి ఈ సంవత్సరం బడ్జెట్లో ఉన్నత విద్య వాటా 1శాతం కంటే తక్కువగా ఉందని, వ్యయాన్ని చూసినప్పుడు అంచనాలు మరింత మసకబారుతున్నాయన్నారు. ఎన్ ఈ పి తో ప్రభుత్వం విద్యను సరుకుగా మార్చడానికి తన చర్యల్లో వేగవంతం చేస్తుందని, ఇది సమాజంలోని సంపన్న వర్గాలకు మరింత అందుబాటులో ఉండేలా చేస్తుందని, అదే సమయంలో అట్టడుగు నేపథ్యాల నుండి విద్యార్థులకు నిధులు సమకూర్చే విద్య నుండి మినహాయించే వాతావరణాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. రాష్ట్రంలో బిజెపి ఇచ్చిన హామీలైన జిల్లాకు నవోదయ విద్యాలయం, సైనిక పాఠశాలలు, ఏకలవ్య పాఠశాల, ములుగు ట్రైబల్ యూనివర్సిటీ కి నిధులు కేటాయింపు లాంటి వాటికి చోటు లేదని, రాష్ట్రాల హక్కులు లాక్కుని తన విద్యా కేంద్రీకరణ కోసం, కార్పొరేటీకరణ కోసం పూనుకుంటుందన్నారు. విద్యారంగం పట్ల కేంద్ర నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దశలవారి పోరాటం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తామన్నారు.

# బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అరెస్ట్

- పోలీసుల తీరుపై డాక్టర్ దయానంద ఆగ్రహం
- రాజకీయాల్లో విమర్శలు సహజం: సండ్ర
- అరెస్టా అదుపా.. స్పష్టత ఇవ్వని పోలీసులు







**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 2 :** ఆదివారం తెల్లవారుజామున పోలీసులు టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలను, కార్యకర్తలను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. తెల్లవారిన తర్వాత కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయాలని భావించారు. ముందుగా అదుపులో ఉన్న బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వేంసూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో నిర్బందించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో రాజకీయపరమైన సవాళు ప్రతి సవాళ్లకు పోలీసులు అతిగా స్పందించారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. సత్తుపల్లిలో రాజకీయపరమైన ఘర్షణలు ఎప్పుడూ లేవని కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను ఎందుకు అదుపులోకి తీసుకున్నారని సిఐ తెల్లబోయిన కిరణ్ నిలదీశారు. ఇంతమంది నాయకులను కార్యకర్తలను అదుపులోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రశ్నించారు. తక్షణమే విడుదల చేయాలని కోరారు. డాక్టర్ దయానంద వెనకనే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పోలీస్ స్టేషన్ నుంచి వెళ్లిపోయారు. కేసులు నమోదు చేస్తాం అంటున్న పోలీసులు మీడియాకు వివరాలు వెల్లడించడం లేదు. స్టేషన్ బెయిల్ ఇచ్చారా లేక అదుపులోకి తీసుకొని వదిలేసినట్లా అన్న విషయం కాంగ్రెస్ నాయకులకు తెలియని పరిస్థితి నెలకొంది. బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలుసుకునేందుకు వేంసూర్ పోలీస్ స్టేషన్ కు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వచ్చారు. అక్కడ నాయకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు విసిరిన సవాళ్లకు స్పందించకపోయిన అరెస్ట్ ఎలా చేస్తారని నిలదీశారు. ఇక్కడ కూడా బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను పోలీసులు వదిలిపెట్టారు. కేసులు నమోదు చేశారా లేదా అన్న విషయం అధికారికంగా వెల్లడించడం లేదు. రాజకీయపరంగా ప్రశాంత వాతావరణంలో ఉన్న సత్తుపల్లి లో పోలీసులు వ్యవహరించిన తీర్పట్ల సామాన్యులు తప్పుపడుతున్నారు. రాజకీయ ఘర్షణలకు సత్తుపల్లి ఎప్పుడు దూరంగా ఉంటుందన్నారు . ప్రతిపక్షాలు అధికార పక్షం పై విమర్శలు చేయటం సర్వసాధారణం అంటున్నారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర సండ్ర వెంకట వీరయ్య చేసిన విమర్శలకు ఆధారాలు చూపాలని శనివారం కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. దీనిని సాగుగా చూపి ఏదో జరిగిపోతుందనే ఆందోళన లో పోలీసులు అరెస్టులు చేయటం సరికాదనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. ఇంతకీ అరెస్టులా అదుపా అన్న వివరాలు పోలీసులు వెల్లడించకపోవడం గమనార్హం. అంబేద్కర్ విగ్రహం దగ్గర పోలీస్ పహారా ఏర్పాటు చేశారు. పట్టణ సి ఐ తెల్లబోయిన కిరణ్ కుమార్, రూరల్ సీఐ ముత్యలింగం ఆధ్వర్యంలో పోలీసులు బి ఆర్ ఎస్, కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర బడ్జెట్

## కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ కూలీలకు మొండి చెయ్యి, ఉపాధి హామీ కూలీలకు అందని ద్రాక్ష పండులా కేంద్ర బడ్జెట్

## ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము



**దమ్మపేట ఫిబ్రవరి 2 నవభూమి:** ఎంతో కష్టపడి పని చేస్తున్న శ్రమజీవులకు బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ 2025 - 26 సంవత్సరానికి గాను శనివారం నాడు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో శ్రమ చేసే శ్రమజీవులకు ఉపాధి హామీ కూలీలకు అందని ద్రాక్ష పండులగ బడ్జెట్ ప్రవేశపెట్టిందని,ఈ బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలం చేసి,వ్యవసాయ కూలీలకు అన్యాయం చేసేలా ఉందని.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంఘమైన అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము అన్నారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన కూడా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం ఈ పథకాన్ని ఎత్తివేయడం కోసం కుటిల ప్రయత్నాలు చేస్తుందని అందుకే వ్యవసాయ కూలీలకు కేంద్ర బడ్జెట్లో 2025 -26 సంవత్సరానికి బడ్జెట్ కేటాయించ పోవటం అని ఉపాధి హామీ పథకం లో రద్దు చేయడం కోసమే అని అన్నారు.కరోనా సమయంలో ఎందరో వ్యవసాయ కార్మికులు మరణించిన వారికి సరైన వైద్యం కానీ, ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం కానీ చేయని బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవసాయ కార్మికులను చిన్న చూపు చూస్తుందని ఇప్పటికైనా వ్యవసాయ కూలీలకు కేంద్రంలో న్యాయం జరిగే బడ్జెట్ ప్రవేశపెట్టాలని అమర్లపూడి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# సుధారాణి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ యువ నేత డాక్టర్ తుమ్మల యుగంధర్



**దమ్మపేట ఫిబ్రవరి 2 నవభూమి:** దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామంలో కూకలకుంట సుధారాణి దశదిన కర్మలో పాల్గొన్న కాంగ్రెస్ యువనేత డాక్టర్ తుమ్మల యుగంధర్. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి

## బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్



**గుండాల ఫిబ్రవరి 2 నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం పేద ప్రజలకు నిరుపయోగకరంగా ఉందని, ఉపాధిహామీ పని కూలీలకే ఇవ్వడం సరికాదని, ఏలాంటి పట్టా భూమి లేని వ్యవసాయ కూలీల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ పథకం ప్రతి పేద వారికి అమలు చేయ్యలని బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీనియర్ నాయకుడు బొమ్మెర రాంబాబు డిమాండ్ చేశారు

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

- జీవో నెంబర్ 51 రద్దు చేయాలి
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం
- టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి

**పాల్వంచ ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్, జిల్లా 3వ, మహాసభ స్థానిక కేటీపీఎస్ కాంప్లెక్స్ గోనెల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, టియుసిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ మధుసూదన్ రెడ్డి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ సఫాయి అన్న నీకు సలాం అంటే కార్మికుల కడుపు నిండదన్నారు. పారిశుద్ధ్య కార్మికుల వల్ల గ్రామపంచాయితీ లన్నీ పరిశు భ్రముగా పచ్చదనముతో కళకళలాడుతున్నాయంటే, పరిశుభ్రతతో నిత్యం వెలసిల్లుతున్నాయంటే, మంచినీళ్లు కరెంటు నిరంతరం ప్రజలకు అందించడంలో కనీస వేతనాలకు నోచుకోని గ్రామపంచాయతీ కార్మికుల కష్టం దాగి ఉన్నదని అన్నారు. డంపు యార్డులలో, పల్లె పకృతి వనాలలో చక్కటి అహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పడటందుకు ఈ పారిశుద్ధ్య కార్మికులే ప్రధాన పాత్ర పోషించర న్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, సుమారు 50 వేల మందికి పైగా ఉద్యోగులు కార్మికులు మల్టీపర్పస్ పేరుతో పనులు నిర్వహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వానికి అనేక అవార్డులు రివార్డులు వచ్చాయంటే మల్టీపర్పస్ వర్కర్స్ రోజుకు 10 గంటల శ్రమ దాగి ఉందని, గతనేక సంవత్సరాలుగా సమ్మెలు ఉద్యమాలు చేస్తేనే 8,500 జీతం పెరిగిందని అన్నారు. 2023 సంవత్సరంలో కార్మి కుల జీతాలు పిఆర్సి ప్రకారం 19వేల రూపాయలు అమలు చేయాలని, కార్మికులను ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, తదిత డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా 34 రోజులు సమ్మె చేస్తే, గత టిఆర్ఎస్ ప్రభుత్వం వెయ్యి రూపాయల జీతమే పెంచి కార్మిక వర్గాన్ని మోసం చేసిందన్నారు. ఇలాంటి కార్మిక ఉద్యోగ వ్యతిరేక పార్టీ అధికారంలో ఉండటానికి వీల్లేదని కార్మికులు ప్రజలు నిర్ణయించి కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపారని గుర్తు చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగులకు కార్మికులకు ఏఒక్క చట్టం అమలు కావట్లేదని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ జీవోలు జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వేతనాల ప్రకారం కూడా జీతాలు ప్రభుత్వం ఇవ్వట్లేదని, కార్మికులు ఉద్యోగులు దుర్భరమైన జీవితాలు గడుపుతూ కుటుంబాన్ని పోషించలేక పిల్లల్ని చదివించలేక మురికి పనులు చేయడం వల్ల ఆరోగ్యం దెబ్బతిని హాస్పిటల్ ఖర్చు భరించలేక తమ అవసరాలు తీర్చుకోలేక నానా కష్టాలు పడుతూ తమ బతుకులను వెల్లదీస్తూ పేదరికంలో జీవిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రమాదాల వల్ల అనరాగ్యంతో అనేకమంది చనిపోయిన ఏ ఒక్క కుటుంబానికి ప్రభుత్వం బెనిఫిట్స్ కూడా ఇవ్వలేదన్నారు. అనేక సంవత్సరాలుగా జీతాలు పెంచాలని గ్రామపంచాయతీ సిబ్బంది మొత్తాన్ని రెగ్యులరైజ్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని నెల నెల వేతనాలు చెల్లించాలని సాధారణ మరణానికి ఐదు లక్షలు ప్రమాద మరణానికి 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అక్రమ తొలగింపులు వేధింపులు ఆపాలనే తదితర డిమాండ్ల సాధన కోసం మండల జిల్లా రాష్ట్ర స్థాయి వరకు అనేక పోరాటాలు ఉద్యమాలు ధర్నాలు ర్యాలీలు యూనియన్ నాయకత్వంలో నిర్వహించారని ఐక్య పోరాటంలో ముందున్నాం రాష్ట్ర ప్రభుత్వం అనుసరించినతప్పుడు విధానాలు ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ కార్మికుల పక్షాన టియుసిఐ నిలబడ్డది, చట్టాల అమలుకై నిరంతరం ఉద్యమిస్తున్న యూనియన్ టియుసిఐ అని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై నమ్మకంతో గెలిపిస్తే 14 నెలలు దాటిన కార్మికుల జీతాలు పెంచలేదన్నారు. వెంటనే జీతాలు పెంచాలని జీవో నెంబర్ 51ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభకు ముందు జెండాను యూనియన్ జిల్లా కార్యదర్శి వై గోపాలరావు ఆవిష్కరించారు. మహాసభకు ముందు అమరవీలకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, సతీష్ గోపాలరావు మాట్లాడారు. ఈ మహాసభలో జిల్లా నాయకులు వేల్పుల రమేష్, గ్రామపంచాయతీ రాష్ట్ర నాయకులు గుగులోతు లక్ష్మణ్, కమల, నీలం భాస్కర్, ముత్తయ్య కోటి, సోడియం, కన్నారావు, కోండ్రు శీను, బంటు సంజీవరావు పార్టీ మండల కార్యదర్శి పూణెం రమేష్,నూప భాస్కర్, అమర్లపూడి రాము, కల్లూరి కిషోర్ పాల్గొన్నారు











# భద్రాచలంలో ప్రెస్‌క్లబ్‌ల సంయుక్త సమావేశం

- జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి జరగాలి
- పట్టణ ప్రెస్ క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు




**భద్రాచలం జనవరి 31 నవభూమి ప్రతినిధి :** భద్రాచలం పట్టణ ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష, కార్యదర్శుల సంయుక్త సమావేశం సీనియర్ పాత్రికేయులు తోటమల్ల బాలయోగి అధ్యక్షతన భద్రాచలం పట్టణంలోని అన్నమయ్య హెూటల్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో భద్రాచలం పట్టణంలో ఉన్న 11 ప్రెస్ క్లబ్ ల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూము, ఇందిరమ్మ ఇళ్ల పథకం, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులో రాయితీ, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ప్రైవేట్ ఆసుపత్రిలో ఫీజుల్లో రాయితీ, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి



స్థల సేకరణ తదితర అంశాలపై సమావేశానికి హాజరైన పాత్రికే యులం దరూ స్పందించారు. అందరూ ఏకతాటిపై నిలిస్తే జర్నలిస్టుల సంక్షేమం సాధ్యమవు తుందని ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఈ అంశాలపై మళ్లీ వచ్చే ఆదివారం సమావేశం అవుదామని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బీవీ రమణారెడ్డి, మొబగాపు ఆనంద్ కుమార్, అనిల్ రెడ్డి, కుప్పాల నాగరాజు, సోముల మురళి, సోమరౌతు శ్రీనివాసరావు, పోకల శ్రీనివాస్, రెడిన్ రమేష్, పిల్లి రాజ్, ఈశ్వర్, పూనెం ప్రదీప్ కుమార్, తామరపల్లి ఆనంద్, కృష్ణ ప్రసాద్, అన్వేష్ రెడ్డి, రవి, నాయుడు, రామారావు, వర్ధన్, మహిసాక్షి రామాచారి, గుమ్మలూరి శ్రీనివాసరావు, రేపాక రామారావు, రావడి రంజిత్ ఆనంద్, పులిపాటి రవీందర్, గుమ్మడపు దుర్గా ప్రసాద్, గూడూరు అనీల్, సాయి కౌసిక్, రహీం తదితరులు పాల్గొన్నారు

# బడ్జెట్‌లో కేటాయింపులో తెలంగాణపై వివక్షత



గార్ల, నవభూమి, ఫిబ్రవరి 2: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణాకు మరోసారి తీరని అన్యాయం జరిగిందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ ఆదివారం అన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక కేటాయింపులు ఏవీ లేవని విమర్శించారు.బీహార్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభివృద్ధి, ప్రత్యేక నిధుల కేటాయింపుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని మండిపడ్డారు .తెలంగాణ రాష్ట్రానికి ఐఐఎం, ఐఐటీ, సైనిక్ పాఠశాలలు, కేంద్ర విద్యా సంస్థలు రావాల్సి ఉండగా అవేమీ పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బీజేపీ పార్లమెంటు సభ్యులు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని విమర్శించారు. అంకెలతో ఆదాయపు పన్ను మినహాయింపు మధ్యతరగతికి పెద్ద ఊరటని బీజేపీ చేస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు.తెలంగాణ విభజన హామీలను బీజేపీ నిర్లక్ష్యం చేసందని, ములుగులోని తెలంగాణ గిరిజన విశ్వవిద్యాలయానికి అరకొర నిధులు కేటాయించడం తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి వైఖరికి నిదర్శనమన్నారు. ఆదిలాబాద్ లాంటి వెనుకబడ్డ జిల్లాలు బిజెపి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించినా కూడా వెనుకబడ్డ జిల్లాలకు ప్రత్యేక నిధులు, కేటాయింపులు బిజెపి సవతి తల్లి ప్రేమ చూపించిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం లో యువకులకు ఉపాధి అవకాశాలు కలిగే బయ్యారం ఉక్కు పరిశ్రమ ప్రాజెక్టును మూలకు పడేయడం దారుణమని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ముందడుగు వేయడంలో అవసరమైన నిధులను కేటాంచలేదని,మణుగూరు నుంచి రామగుండం రైల్వే లైన్‌పై పట్టించుకోలేదని ఈ తెలిపారు.ఒక్క ఎన్నికల సమయంలో మాత్రమే తెలంగాణను ఓట్లు,సీట్ల కోసమేనని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలం చెందిందని శ్రీనివాస్ ఎద్దేవా చేశారు

# తెలంగాణ, వ్యవసాయ రంగం, మైనార్టీలకు కేంద్ర బడ్జెట్‌లో మొండి చెయ్యి

### రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ నాయకులు నయీమ్ ఖురేషి



కొత్తగూడెం ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 50.65 లక్షల కోట్లయితే తెలంగాణకు మైనార్టీ లకు మొండి చేయి చూపించడాన్ని బీహార్ రాష్ట్రం పై తల్లి ప్రేమ చూపించారని మధ్యతరగతి వ్యక్తిగత ఆదాయపు పన్ను 12 లక్షలు సెక్షన్ 87 ఏ రిబేట్ పెంచుతూ 75000 చేయడం మధ్యతరగతికి కొంత ఊరట కలిగిందని రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ నాయకులు నయీమ్ ఖురేషిఅన్నారు. మోడీజీ వచ్చిన 11 సంవత్సరాల తర్వాత ఇదే మొదటిసారి అని మధ్యతరగతి పై చూపిన ప్రేమ అని చెప్తూ దేశ జనాభాలో 8.5 కోట్ల మంది 6.63% ఇన్కమ్ టాక్స్ పేయర్స్ ఉన్నారని వీటిలో జీరో టాక్స్ పేయర్ ఐదు కోట్ల మంది ఉంటారని మధ్యతరగతి కేవలం 2.3% టాక్స్ పేయర్స్ ఉన్నారని ఆర్థిక మంత్రి 12 లక్షలు వరకు నో టాక్స్ చెప్తూ ఆనంద పడుతున్నారని, వ్యవసాయ రంగానికి,మైక్రో, చిన్న తరహా పరిశ్రమలకు, వ్యవసాయ రంగానికి,తెలంగాణ రాష్ట్రానికి మరియు, మైనారిటీలకు మొండి చేయి చూపించారని నయీమ్ ఖురేషి పేర్కొన్నారు

## పలు శుభకార్యాలలో పాల్గొన్న వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ ఫిబ్రవరి 2 నవభూమి జిల్లా ప్రతినిధి- సంగారెడ్డి జిల్లా సదాశివపేట మోమిన్ పేట మండలం టేకులపల్లి మాజీ ఎంపిటిసి మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడుశ్రీనివాస్ రెడ్డి సోదరుడి నూతన గృహప్రవేశానికి %ం% పిల్లల పుట్టుపంచెలు కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

# పెద్దమ్మ తల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు







పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుం డే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్న అన్నప్రా శనలు వాహన పూజలు తలనీలాలు అమ్మవారికి ఒడి బియ్యం చీరలు కనుములు తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములనుస్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజనీకుమారి సిబ్బంది పర్యవేక్షించారు.

**నేడు3 న శ్రీ పంచమి సందర్భంగా సామూహిక సరస్వతి పూజలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో కలిసి ఉన్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో 3న సోమవారం శ్రీ పంచమి సందర్భంగా దేవాలయ ఆవరణంలో సరస్వతి దేవి ఆలయంలో ఉదయం 10 గంటలకు వైభవంగా అమ్మవారికి పంచామృతాభిషేకం, సామూహిక సరస్వతి పూజలు నిర్వహించబడును ఈ పూజ కార్యక్రమంలో6 సంవత్సరం లోపు చిన్నారులను వారి తల్లిదండ్రులు వెంట తీసుకువచ్చి అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొనగలరు.

# కేంద్ర బడ్జెట్ లెక్కల్లో ఉమ్మడి జిల్లాకు దక్కని కేటాయింపులు

- మళ్లీ నిరాశపరిచిన బయ్యారం ఉక్కు అంశం
- సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం
- విభజన చట్టంలో హామీల ఊసే లేని వైనం
- ప్రతిపాదిత రైల్వే లైనులకు దక్కని నిధులు



పాల్వంచ ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి: కేంద్ర బడ్జెట్లో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన కీలక అంశాలకు చోటు దక్కలేదని, సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. ఆదివారం పట్టణ పరిధి లోని 16 వ వార్డు సోనియా నగర్ లో సిపిఐ గ్రామ శాఖ మహాసభ భూక్య బిక్కులాల్ అధ్యక్షతన నిర్వహించారు.మహాసభకు ముఖ్యఅతిథిగా ముత్యాల విశ్వనాథం పాల్గొని మాట్లాడుతూ ఎప్పటిలాగే ఈసారి కూడా ప్రధానమైన సమస్యలకు కూడా ఎటువంటి పరిష్కారం లభించలేదని, ముఖ్యంగా రాష్ట్ర విభజన హామీల లో ఉన్న బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశం, ప్రతి పాదిత రైల్వే లైనులకు నిధులు దక్కాలేదన్నారు. అసలు ఆ ఊసే నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావనకు రాలేదన్నారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటుకు నిధులు కేటాయించలేదని, ధనిక కార్పొరేట్ వర్గాలకు కొమ్ము కాసేదిగా బడ్జెట్ ఉందన్నారు. ఉపాధి రంగాలను విస్మరించడం, వ్యవసాయ రంగం పట్ల ఉదాసీన వైఖరి అవలంబించారన్నారు. వ్యవసాయ అభివృద్ధికి తగిన కేటాయింపులు జరగలేదని, పేదవాళ్లను మరింత పేదలుగా- సంపన్నులను మరింత సంపన్నులుగా చేసే బడ్జెట్ ఇది అన్నారు. ఉపాధి హామీకి నామమాత్రపు కేటాయింపులు చేశారని, భీమా రంగంలో నూరు శాతం ఎఫ్ డి ఐ లను ఆహ్వానించటం ప్రైవేటీకరణకు మోడీ సర్కార్ పెద్దపీట వేసిందని ఎద్దేవా చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సభలో పాల్వంచ పట్టణ, మండల కార్యదర్శులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు నాయకులు శనిగరపు శ్రీనివాస్, నిమ్మల రాంబాబు, బొమ్మెన సత్యనారాయణ, నరహరి నాగేశ్వరావు, కృష్ణ, ఆదినారాయణ, సుభద్ర, బానోత్ బాల్ సింగ్, సక్కు, బిక్షం, రవి, రామకృష్ణ .శాఖ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిజెపి ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రాన్ని నిలదీయాలి




చేవెళ్ల జనవరి 02 నవభూమి : బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుత కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి జరిగిన తీవ్ర అన్యాయం పై తెలంగాణ బిజెపి ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్ అన్నారు. అసెంబ్లీ, పార్లమెంటరీ ఎన్నికల సమయంలో ఇక్కడి నుండి మాయ మాటలు చెప్పి గెలుపొందిన 8 మంది ఎంఎల్ఏ లు, 8 మంది ఎంపీలు, వారిని నమ్మి ఓట్లు వేసి గెలిపించిన తెలంగాణ ప్రజల పక్షాన కేంద్రాన్ని నిలదీసి తమ చిత్త శుద్ధిని నిరూపించుకోవాలని, లేని పక్షంలో తెలంగాణ ద్రోహులుగా చరిత్రలో మిగిలిపోతారని ఘాటు అన్నారు. రైతులు , మధ్యతరగతి ప్రజలు, పది వేలు బ్యాంకు రుణం తీసుకుని చెల్లించకపోతే ప్రజలను ముక్కు పిండి వసూలు చేసే అధికారులు, గుజరాత్ దొంగలు, దోపిడీ దారులు వ్యాపారం ముసుగులో వేల కోట్లు దోచుకొని దర్జాగా దేశం దాటి పారిపోతుంటే, వారి పై చర్యలు తీసుకోకపోగా, వారి వేల కోట్ల రుణాలను నిస్సిగ్గుగా మాఫీ చేస్తున్న అవకాశవాద, దమననీతిని, ప్రజాక్షేత్రంలో ఎండగడతామని హెచ్చరించారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ అన్నట్టు గబ్బర్ సింగ్ టాక్స్ (జిఎస్టి )పేరుతో, మరొక పక్క తెలంగాణా రాష్ట్రం నుంచి దాదాపు 26 వేలకోట్లు వసూలు చేస్తున్న కేంద్రం, అందులో రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటా 13 వేల కోట్లను కూడా ఇవ్వక పోవడం దుర్మార్గ మైన ఫాసిస్టు చర్య అని మండిపడ్డారు. బీజేపీ కుంటి ప్రభుత్వానికి ఊత కర్రలుగా ఉన్న చంద్రబాబు, నితీష్ కుమార్ లు పాలిస్తున్న ఆంధ్ర, బీహార్ రాష్ట్రాలకు నిధులు కేటాయించి, 8 మంది ఎమ్మెల్యేలను 8 మంది ఎంపీ లను గెలిపించిన తెలంగాణ రాష్ట్రానికి మాత్రం గాడిద గుడ్డును కేటాయించారని ఎద్దేవా చేశారు. ఇది నూటికి నూరు శాతం భారత రత్న అంబేద్కర్ రాష్ట్రాలకి కేటాయించిన హక్కులను ఉల్లంఘించడమేనని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆకట్టుకున్న భూత కాలం నాటిక

**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 2:** భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం నిర్వహణలో భాగంగా ఆదివారం రాత్రి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రముఖ నాటక రచయిత మాడభూషి దివాకర్ బాబు రచన చేసిన ప్రముఖ రంగస్థలం నటులు దర్శకులు వెంకట్ గోవాడ దర్శకత్వం వహించిన భూతకాలం నాటకం ప్రజలను ప్రేక్షకులను ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు స్థానిక కళాకారులు సినీ అభ్యుదయ గీతాలు పద్యాలు ఆలపించారు ఈ కార్యక్రమానికి నెల నెలా వెన్నెల నిర్వాహకులు అన్నా బత్తుల సుబ్రహ్మణ్య కుమార్ మోటమర్రి జగన్మోహన్రావు డాక్టర్ నాగబత్తిని రవి డాక్టర్ వేల్పుల విజేత నామ లక్ష్మీనారాయణ యాంకర్ రవీందర్ వేముల కొండలరావు జాబిశెట్టి పాపారావు పొన్నం వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు











## శ్రీ శ్రీ జగదాంబ భవాని మాత, శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ వారి 18వ వార్షికోత్సవం

- శ్రీ శ్రీ తపస్వి బాల బ్రహ్మచారి జగద్గురు రామ్ రామ్ మహారాజ్ ఆశీస్సులతో అంగరంగ వైభవంగా ప్రారంభమైన వాటి కోసం మహోత్సవం




**వికారాబాద్ ఫిబ్రవరి 2 నవభూమి జిల్లా ప్రతినిధి–** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ తండా లో శ్రీ శ్రీ శ్రీ జగదంబ భవాని మాత మరియు శ్రీ శ్రీ జగద్గురు సేవాలాల్ మహారాజ్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆలయ ధర్మకర్త డిసిసిబి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఉదయం నుండి గణపతి పూజ పుణ్య హావచనము యజ్ఞ ప్రతిష్ట నవగ్రహా ఆరాధన రుత్విక్ వరణం మరియు రుద్రాభిషేకం నిర్వహించారు ఆదివారం శ్రీ దుర్గా వాహనం నవగ్రహవాహనం అష్టదిక్పాలక హోమం పెద్ద ఉమెన్ తల పీఠాధిపతి శ్రీ శ్రీ వెంకట దాసుల వారి ఆధ్వర్యంలో గీతా యజ్ఞం తీర్థ ప్రసాద కార్యక్రమం జరుగుతుంది తదుపరి చండీ సహిత విగ్రహం జరుగును సోమవారం ఫిబ్రవరి 3న అమ్మవారికి పంచామృత అభిషేకం విశేష పంచాభిషేకం అలంకరణ స్వస్తి వచనము పల్లకి సేవ ఫిబ్రవరి 4న మంగళవారం విశేష అలంకరణ సేవా ఆశీర్వచనము అమ్మవారికి ప్రత్యేక అలంకరణ కీర్తన ప్రసాదాలు ఉంటాయని ఆలయ కమిటీ ధర్మకర్త మండలి చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్ మరియు ఆలయ కమిటీ ఇన్చార్జి పరశు రాం నాయక్ తెలిపారు ఈ పూజా కార్యక్రమాలు ప్రధాన అర్చకులు మల్లేశం స్వామి సిద్దేశ్వర స్వామి శివతేజ స్వామి చైతన్య స్వామి వారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా శివ స్వాములకు బిక్ష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అష్టదశ 18 వ వార్షికోత్సవం కార్యక్రమానికి వివిధ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన సూచించారు







## మొరంగపల్లిలో ఎంపీఎల్ క్రికెట్ టోర్నమెంట్

- టోర్నమెంట్ దాత నీలి మహేందర్ ముదిరాజ్
- సీజన్ 3 విన్నర్స్ లెవెన్ స్టార్ లయన్స్ జట్టు మొదటి బహుమతి 5000
- రెండవ బహుమతి 3000

**మోమిన్ పేట్–నవభూమి:** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో ఎం పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ ని మొరంగపల్లి గ్రామానికి చెందిన యువకులు నాలుగు జట్లుగా ఏర్పడి టోర్నమెంట్ ఆడారు. ఈ టోర్నమెంట్ ని బిజెపి నేత మహేందర్ ముదిరాజ్ తన సొంత నిధులతో నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదర్శాలను పునికి పుచ్చుకొని ఆయన స్ఫూర్తితో వివిధ రకాల క్రీడలను మహేందర్ ముదిరాజ్ నిర్వహిస్తున్నాడు. తన సొంత గ్రామమైన మొరంగపల్లిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇలా సొంత నిధులతో క్రీడలు నిర్వహించడం పట్ల యువకులకు మానసికొల్లాసం మరియు శారీర దృఢత్వం మెరుగుపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో తను ముందుకు వెళుతున్నట్లు మహేందర్ తెలిపారు. మునుముందు కూడా ఇలాంటి క్రీడలు నిర్వహించి యువకులలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారిలోని సృజనాత్మకతను మెరుగుపరుచుకునేలా ప్రోత్సహిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరంగపల్లి గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు



